

# అయోధ్య బాల రాముని దర్శనం

# ఎంతో అదృష్టం

- రామ భక్తులకు స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేసిన నరేంద్ర మోడీకి ధన్యవాదాలు
- బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్



**కొత్తగూడెం, ఫిబ్రవరి16(కెరటం ప్రతినిధి)**

అయోధ్య బాల రాముని దర్శించుకోవడం ఎంతో అదృష్టమని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ అన్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి అయోధ్య బయలుదేరుతున్న రామ భక్తులను బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ కలుసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వే అధికారులతో చర్చించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 500 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో నిర్మితమై బాల రాముని ప్రాణ ప్రతిష్ట చేసిన అనంతరం అయోధ్య బాల రాముని దర్శించుకునేందుకు కేంద్ర ప్రభుత్వము, భారతీయ రైల్వే, అయోధ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆస్తా పేరుతో స్పెషల్ ట్రైన్లు నడపడం చాలా సంతోషకరమని అన్నారు. రామ భక్తులు ట్రైన్ ఎక్కిన దగ్గర నుండి భోజనము, వసతి, అన్ని సౌకర్యాలను పూర్తిగా ట్రస్ట్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ జిల్లాకు స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బైరి నిర్మల, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, బిజేవైఎం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ,కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీధర్, పోడియం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





## ‘వృక్ష మిత్ర’ రాజశేఖర్‌కు ఘన సత్కారం

**కొత్తగూడెం, ఫిబ్రవరి16(కెరటం ప్రతినిధి)**

“వృక్ష మిత్ర” నుర్వి రాజశేఖర్ ను బీజేపీ నాయకులు వినోద్ రావు రామవరంలోని ఆయన స్వగృహంలో కలుసుకుని ఘనంగా సన్మానించారు. సింగరేణి ఉద్యోగి అయిన రాజశేఖర్ విధులకు హాజరవుతూనే ప్రకృతి పరిరక్షణకు కంకణం కట్టుకోవడం ప్రశంసనీయమని వినోద్‌రావు అన్నారు. ప్రకృతి హరిత దీక్షను కొనసాగించి, సింగరేణి కార్మిక సోదరులకు, యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాబోవు కాలంలో మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపట్టాలని, సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తూ.. మొక్కలు నాటుతున్న రాజశేఖర్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొక్కల రాజశేఖర్ చిన్ననాటి స్నేహితులు శ్రీ సూరావజుల. రాము హైద్రాబాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## సీతక్క కుమారుడిని కలిసిన శ్రీనివాసరావు

**కొత్తగూడెం, ఫిబ్రవరి16(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూర్య అలియాస్ సీతక్క కుమారుడు దనసరి సూర్యను వారి గృహంలో ఆళ్లపల్లి ఎంపీవో బత్తిన శ్రీనివాసరావు శుక్రవారం మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా దనసరి సూర్యం కు పూలబొకే అందజేసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.





